ఆవరణ.. జలమయం



- పాఠశాల గ్రౌండ్‌లో నిలిచిన నీరు
- ప్రార్థన చేయాలంటే తప్పని తిప్పలు
- లీకేజీలతో వాటర్ ట్యాంక్ వద్ద మరమ్మతు
- ఇబ్బంది పడుతున్న విద్యార్థులు, టీచర్లు



పాఠశాల ఆవరణలో నిలిచిన నీరు

నర్సంపేట రూరల్ : ప్రభుత్వ పాఠశాలలో ఉదయం విద్యార్థులు రాగానే గ్రౌండ్‌లోనే నిలిబడి ప్రార్థన (అసెంబ్లీ)చేయాల్సి ఉంది. కానీ ఆ గ్రౌండ్‌లో వర్షపు నీరు, వాటర్ ట్యాంక్ పైపులైన్ లీకేజీలతో నీరంతా వచ్చి గ్రౌండ్ అంతా నీటమయమవుతుంది. దీంతో విద్యార్థులు పాఠశాలకు రావాలన్న, గ్రౌండ్‌లో నిలబడాలన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్డులోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల (బొందబడి) 6వ తరగతి నుంచి 10వ తరతగతి వరకు 277మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకు 103 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఇటీవల కురిసన వర్షానికి గ్రౌండ్‌లో నీరంతా చేరడంతో దోమలు వ్యాప్తి చెంది విద్యార్థులు విషజ్వరాలబారిన పడే అవకాశం ఉంది. అదేవిధంగా పాఠశాల ఆవరణలో పదేళ్ల క్రితం తాగునీటి కోసం వాటర్ ట్యాంక్ నిర్మించారు. ఆ వాటర్ ట్యాంక్‌కే మిషన్ భగీరథ పైపులైన్ సైతం అమర్చారు. అయితే ఇటీవల ట్రయల్ రన్ చేయడంతో పైపులైన్ లీకేజీలు కాగా మరమ్మతుల కోసం తవ్వి పూడ్చడంతో ఆ ప్రాంతమంతా ఎత్తుగా ఉండి ట్యాంక్ నుంచి లీకేజీ అయిన నీరంతా గ్రౌండ్‌లోకి వస్తోంది. ఇటీవల కురిసిన వర్షానికి సైతం నీరంతా గ్రౌండ్‌లోకి చేరి బయటకు పోకుండా ఉండడంతో ఆ గ్రౌండ్‌లో విద్యార్థులు, ఆడుకోవాలన్న, ప్రార్థన చేయాలన్న ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ప్రతి రోజు చెత్తా చెదారాన్ని మున్సిపల్ అధికారులు తీసుకోవాల్సి ఉండగా పాఠశాల వైపు వచ్చిన దాఖలాలు లేవని, తప్పనిసరి పరిస్థితిలో స్కావెంజర్‌తో పాఠశాలలోని చెత్తనంతా దహనం చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రౌండ్‌లో మొరం పోయించి, ఇంకుడు గుంతను నిర్మించి ఆ నీటితో పాటు, విద్యార్థులు అన్నం తిని చేతులు కడిగిన నీరంతా గుంతలోకి పోయే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

ఇంకుడుగుంత నిర్మించాలి



జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో వర్షం కురిసిన, లీకేజీ అయిన నీరంతా గ్రౌండ్‌లోకి వచ్చి చేరుతోంది. దీంతో విద్యార్థులు ఆడుకోవాలన్న, ప్రార్థన చేయాలన్నా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఈ నీరంతా బయటకు వెళ్లే పరిస్థితి లేదు. పాఠశాల ఆవరణలో ఇంకుడుగుంతను నిర్మించి ఆ నీరంతా అందులోకి వెళ్లేలా చర్యలు తీసుకోవాలి, అదే విధంగా నీరు నిలిచే ప్రాంతాల్లో మొరం పోయించాలి.

-మర్రి శాంతకుమారి, హెచ్‌ఎం

క్లుప్తంగా

నేడు జోనల్ స్థాయి క్రీడలు

సంగెం : సంగెం, పర్వతగిరి మండలాల జోనల్‌స్థాయి క్రీడా పోటీలు నేడు (శుక్రవారం) నిర్వహిస్తున్నట్లు జోనల్ కార్యదర్శి సీహెచ్.పెద్దిరాజు ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ విభాగంలో అండర్-14, 17 కేటగిరీల్లో బాలబాలికలకు వేర్వేరుగా పోటీలు ఉంటాయన్నారు. ఒక్కొక్క పాఠశాల నుంచి ఇద్దరి చొప్పున పంపించాలని కోరారు. విద్యార్థులు తమ పుట్టిన తేదీ ధ్రువీకరణ ప్రధానోపాధ్యాయులు జారీ చేసే పత్రాలతో హాజరు కావాలన్నారు. వివరాలకు 99494 38838 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

నియామకం

పర్వతగిరి : మండలంలోని కొంకపాకకు చెందిన బొక్కల సుజిన్‌ను తెలంగాణ అంబేడ్కర్ సంఘం విద్యార్థి సమాఖ్య జిల్లా కన్వీనర్‌గా నియమించారు. సుజిన్‌కు ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య గురువారం నియామక పత్రం అందజేశారు.

వివేకానంద యూత్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక



రాయపర్తి : మండలంలోని కాట్రపల్లిలో గురువారం వివేకానంద యూత్ క్లబ్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెనబోయిన దిలీప్, ఉపాధ్యక్షుడిగా చెనబోయిన మహేష్, కోశాధికారిగా చెనబోయిన రాజు, కార్యదర్శిగా కత్తి సుధాకర్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా చెనబోయిన సాగర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు ముద్రబోయిన శ్రీనివాస్, అండె వెంకటమల్లయ్య, బోనగిరి సతీష్ పాల్గొన్నారు.

యువశక్తి యూత్ క్లబ్ నూతన కార్యవర్గం..



రాయపర్తి మండలంలోని కాట్రపల్లిలో గురువారం యువశక్తి యూత్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కత్తి సోమన్న, ఉపాధ్యక్షులుగా గుమ్మడిరాజు, వెంకన్న, కార్యదర్శిగా చిట్యాల చంద్రసేన, క్లబ్ ఇన్‌చార్జ్‌గా మప్పిడి సంజీవను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శిథిల భవనం కూల్చివేత




వర్ధన్నపేట : వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలోని శిథిల భవనాన్ని గురువారం కూల్చివేశారు. ఈ భవనం నిజాం కాలంలో సుబేదార్ ఉండేవాడని, ఇక్కడి నుంచే నిజాం సుబేదారు పాలన సాగించేవాడని పూర్వీకులు చెబుతుంటారు. అనంతరం ఈ భవనాన్ని పోలీస్ స్టేషన్‌గా, మాతా శిశు సంరక్షణ ఆస్పత్రిగా, పోస్టు మార్టం గదిగా వినియోగించారు. కాగా, శిథిల భవనాన్ని పొక్లెయిన్‌తో కూల్చి ఆవరణ మొత్తం చదును చేసి నూతన భవన నిర్మాణానికి రూపకల్పన చేస్తున్నారు.

క్షీరాభిషేకం



నర్సంపేట : మున్సిపల్ పరిధి మెప్మాలో పని చేస్తున్న ఆర్‌పీ(రిసోర్స్ పర్సన్)లకు రూ.6వేలు ఉన్న వేతనాన్ని రూ.8వేలకు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం జీఓ జారీ చేయడం పట్ల ఆర్‌పీలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మున్సిపల్ మెప్మా కార్యాలయం ఎదుట గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుంటి రజనికిషన్, గోనె యువరాజు, భాగ్యలక్ష్మి, బొంకూరి హైమావతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత తప్పనిసరి



ఖానాపురం : ప్రతీ ఒక్కరు తమ ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ కల్పన అన్నారు. ఈ మేరకు మండలంలోని రాగంపేటలో ఉచిత వైద్యశిబిరాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఇంటి ఆవరణల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. జ్వరాల బారిన పడితే వెంటనే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఐలయ్య, పంచాయతీ కార్యదర్శి అరుణ్, ఏఎన్‌ఎం రజిత, ఆశ కార్యకర్తలు సంధ్య, సుమలత, సులోచన, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

'కుల వ్యవస్థ నిర్మూలనకు పోరాడుదాం'



మాట్లాడుతున్న రాజు

చెన్నారావుపేట : తరతరాలుగా సమాజాన్ని పట్టిపీడిస్తున్న కుల వ్యవస్థ నిర్మూలనకు పోరాటం చేయల్సిన సమయం ఆసన్నమైందని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి అద్దూరి రాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని సూర్యాపేట తండాలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో గురువారం కులనిర్మూలనే ధ్యేయంగా మహాత్మా జ్యోతిబా పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 150వ ఆవిర్భావ వారోత్సవాల్లో భాగంగా కుల వ్యవస్థ నిర్మూలన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. దేశంలో నరేంద్రమోదీ, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాలు ఓట్లు, సీట్లు అధికారంతో సమాజంలో కుల వ్యవస్థను పెంచి పోషిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రక్షణ కల్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యాన్ని ప్రభుత్వమే అందించాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో ధరావత్ వీరు, ఈర్య, మధు, బికిరి, జ్యోతి, సంపత్, స్వామి, కుమారస్వామి తదితరులు ఉన్నారు.

ఇంటింటా మట్టి సేకరణ

గీసుకొండ : మండలంలోని మరియపురంలో మేరి మిట్టీ.. మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ అల్లం బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు గురువారం ప్రతీ ఇంటి నుంచి పిడికెడు మట్టిని సేకరించారు. లీడ్‌బ్యాంక్ మేనేజర్ హవేలి రాజు, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర మేనేజర్ హరీష్, నెహ్రూ యువకేంద్రం కోఆర్డినేటర్ అన్వేశ్, పంచాయతీ కార్యదర్శి స్వప్న పాల్గొన్నారు.

మంజూరు పత్రం పంపిణీ



మంజూరు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే రమేశ్

పర్వతగిరి : మండలంలోని వడ్లకొండలో గీత పారిశ్రామిక సహకార సంఘం కమ్యూనిటీ భవనానికి రూ.10లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ గురువారం సంఘం సభ్యులకు నిధుల మంజూరు పత్రాన్ని అందజేశారు. పట్టాపురం ఏకాంతంగౌడ్, పర్వతగిరి జెడ్పీటీసీ సింగ్‌లాల్, పట్టాపురం ఎల్లగౌడ్, పల్లె ప్రకాశ్, మందాపురం రాజు, మాచర్ల కుమారస్వామి, రంగు సమ్మయ్య పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్-ఉన్-నబీ



బైక్ ర్యాలీలో పాల్గొన్న శివ, ముస్లింలు

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ జాన్‌పాకలో గురువారం ముస్లింలు మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సుంకరి శివ పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు ఆరిఫ్, జమీల్, మత పెద్దలు పాల్గొన్నారు.

దొంగలకుంటను దోచేస్తున్నారు

- అక్రమంగా మొరం తరలింపు



దొంగలకుంటలో మొరం తవ్విన గుంతలు

చెన్నారావుపేట : మొరం దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతుంది.. మండలంలోని పత్తినాయక్ తండా శివారు బూరుగుకుంట తండా సమీపంలోని దొంగలకుంట మొరం దందాకు నిలయంగా మారింది. ఓ పొక్లెయినర్‌తో యథేచ్ఛగా మొరం దందాను కొనసాగిస్తు రూ.600 నుంచి రూ.1,000 వరకు విక్రయిస్తున్నాడు. సంబంధిత అధికారులకు స్థానికులు చెప్పిన ఐబీ, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. పాలకుల అండదండలతో అక్రమ మొరం దందా కొనసాగిస్తున్నా, రెవెన్యూ అధికారులు చూసినప్పటికీ ఏం చేయలేని పరిస్థితి నెలకొంది. ఎలాంటి అనుమతి లేకుండా మొరం దందా కొనసాగిస్తున్న వ్యక్తులపై ఉన్నతాధికారుల చర్యలు తీసుకొని కుంటలు, చెరువులను కాపాడాలని తండా ప్రజలు కోరుతున్నారు.

నర్సంపేటకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు



దుగ్గొండి: గిర్నిబావిలో ర్యాలీని ప్రారంభిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్



ఖానాపురం: సభకు వెళ్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



నెక్కొండ: సభకు తరలివెళ్తున్న నాయకులు

దుగ్గొండి : నర్సంపేటలో నిర్వహించిన బీఆర్‌ఎస్ బహిరంగ సభకు మండలంలోని పలు గ్రామాల నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు గురువారం అధిక సంఖ్యలో తరలివెళ్లారు. వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలు గిర్నిబావికి చేరుకోగా ర్యాలీని జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, తోకల నర్సింహారెడ్డి, వంగేటి అశోక్ కుమార్, శానబోయిన రాజ్‌కుమార్, కమలాకర్, మేర్గు రాంబాబు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీల బాధ్యులు పాల్గొన్నారు.

పలు గ్రామాల నుంచి..

ఖానాపురం /నెక్కొండ : నర్సంపేటలో మెడికల్ కళాశాల శంకుస్థాపన, అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన బహిరంగ సభకు గురువారం మండలంలోని పలు గ్రామాల నుంచి బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజలు ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్ రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. అలాగే నెక్కొండ మండలం నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు తరలివెళ్లారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య తెలిపారు. స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో బాణ సంచాకాల్చి తరలివెళ్తున్న వివిధ వాహనాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, పట్టణ అధ్యక్షుడు కొణిజేటి భిక్షపతి, నాయకులు చల్లా చెన్నకేశవరెడ్డి, అబ్దుల్‌నబీ, శివకుమార్, సురేష్, వీరభద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నివాళులర్పిస్తున్న ఉషాదయాకర్‌రావు

రాయపర్తి : మండలంలోని తిర్మలాయపల్లికి చెందిన ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. ఈ క్రమంలో ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు.. బుచ్చిరెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పించారు. అనంతరం అనిమిరెడ్డిని పరామర్శించారు. మూనావత్ నర్సింహనాయక్, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, బిల్ల సుధీర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, రమేశ్ రెడ్డి, పూస మధు, వర్ధన్నపేట, రాయపర్తి మండలాలప్రజా ప్రతినిధులు ఉన్నారు.

బుచ్చిరెడ్డి మృతి తీరనిలోటు

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు జినుగు బుచ్చిరెడ్డి మృతి తీరనిలోటని ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆరెల్లి రవి, సీపీఐ మండల కార్యదర్శి గాజు యాకయ్య కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన భౌతికకాయంపై సీపీఐ జెండా కప్పి నివాళులర్పించారు. నాయకులు బండి ఉప్పలయ్య, గబ్బెట నర్సయ్య, వళపాక రామస్వామి, దొంతరబోయిన యాకయ్య, కొమురయ్య, మారయ్య తదితరులు ఉన్నారు.

'సింహగర్జన'ను విజయవంతం చేయాలి



చెన్నారావుపేట: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న బాధ్యులు

చెన్నారావుపేట : ముదిరాజ్ సింహగర్జన సభను విజయవంతం చేయాలని ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని ఉప్పరపల్లి, కోనాపురం, అక్కల్‌చెడ, లింగాపురం గ్రామాల్లో గురువారం ముదిరాజ్ సింహగర్జన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరకాలలో జరిగే సింహగర్జన సభకు ముదిరాజ్‌లు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

విజయవంతం చేయాలి

రాయపర్తి : అక్టోబర్ 1న పరకాలలో నిర్వహించే ముదిరాజ్ సింహగర్జన మహాసభను విజయవంతం చేయాలని మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. గురువారం సంబంధిత కరపత్రాలను విడుదల చేశారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర నాయకుడు సింగారపు రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు కలకొండ అభినాష్, బీసా రమేశ్, బోనాల శ్రీను, ఉపాధ్యక్షుడు కీసరి సాంబరాజు, చీరబోయిన భిక్షపతి, చెలుకలపెల్లి వీరస్వామి, రాములు, స్వామి, దేవేందర్, రాజేష్, ఐలయ్య, పెండ్యాల కృష్ణ, పిట్టల రాజు, మండల అధ్యక్షుడు సోడెపు శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి కొమ్ము ప్రభాకర్, చెవ్వ సతీష్, కొత్తగట్టు కృష్ణస్వామి, ముద్రబోయిన శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రజలకు వివరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

ఖానాపురం : ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, సమస్యలను పరిష్కరించడంలో చేస్తున్న నిర్లక్ష్యాన్ని ప్రజలకు వివరించాలని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్‌మోహన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామాల క్లస్టర్ ఇన్‌చార్జ్‌లను నియమించారు. ఈ సమావేశంలో నాయకులు వెంకటప్రసాదరావు, భిక్షంరెడ్డి, ఎలగందుల రాజు, ఉపేందర్, ముస్తఫా, లాల్‌సాహెబ్, రత్నాకర్ రావు, రవి, ముకేష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ చెరువు మత్తడికి గండి

- వృథాగా పోతున్న సాగునీరు



వర్ధన్నపేట : మండలంలోని ఉప్పరపల్లి ఎల్లమ్మ చెరువు మత్తడికి రెండు రోజుల క్రితం గండి పడి నీరు వృథాగా పోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.. నీటి పారుదల శాఖ ఇంజనీరింగ్, గ్రామ పంచాయతీకి, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చినా చర్యలు తీసుకోవడం లేదని ఆయకట్టు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసవిలో చెరువులో ఉన్న నీటిని ఇటుక తయారీ కోసం మట్టిని తవ్వేందుకు తూముల్లోంచి నీటిని విడిచి వృథా చేశారని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం పంట సాగు కోసం నిల్వ ఉన్న నీరు మత్తడికి గండిపడి వృథాగా పోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మత్తడి వద్ద పడిన గండిని పూడ్చి నీరు వృథాగా పోకుండా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

వినాయక శోభాయాత్ర



శోభాయాత్రలో కోలాటలాడుతున్న మహిళలు

నెక్కొండ : మండల కేంద్రంలో గురువారం గణనాథుడి నిమజ్జన శోభాయాత్ర కనులపండువగా సాగింది. మూసినవాడలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేసి, సాయంత్రం నిమజ్జనం చేశారు. కార్యక్రజుమంలో మూసిన శ్రీనివాస్, ఇండ్ల రవి, చల్లా కమలాకర్, మాధవ్, భాస్కర్, చల్లా రాము, జంగం స్వామి, కీర్తి అనిల్, తాళ్లపల్లి నూతన్, గండ్రకోట దిలీప్, అభి, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

గణపతి లడ్డూ రూ.11,116



నెక్కొండ: పూజలో పాల్గొన్న నిర్వాహకులు

దుగ్గొండి : మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణపతి లడ్డూలను గురువారం వేలం వేశారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలోని విశ్వబ్రాహ్మణ వీధిలో గల వినాయక మండపం వద్ద లడ్డూను శ్రీరామోజు రాకేష్ రూ.11,116లకు దక్కించుకున్నాడు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మల్లేషం

నర్సంపేట : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఏఐఎఫ్‌టీయూ(న్యూ) రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేషం డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలో గురువారం మంద మల్లయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వచ్చే నెలలో వరంగల్‌లో జరిగే అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

గుర్రం జాషువాకు ఘన నివాళి



నర్సంపేట: జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జేఏసీ నాయకులు



నెక్కొండ: అంబేద్కర్ సెంటర్‌లో జాషువా చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నర్సంపేట : నర్సంపేటలోని పాకాల జంక్షన్‌లో గురువారం దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గుర్రం జాషువా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ మేరకు దళిత ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు, జేఏసీ కో కన్వీనర్ కల్లెపల్లి ప్రణయ్‌దీప్ జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాషువా నిరంతరం జాతి పురోగమనాన్ని కాంక్షిస్తూ సంఘంలో ఉన్న అసమానతలు తొలగిపోవాలన్న దృఢ సంకల్పంతో శక్తివంతమైన కావ్యాలను రచించాడన్నారు. కార్యక్రమంలో గుంటి ప్రకాశ్, కల్లెపల్లి సురేష్, తడుగుల విజయ్, బోయిన నారాయణ, బాణాల శ్రీనివాస్, ఇమ్మడి లల్లి, యాకూబ్, మాదాసి బాబు, జన్ను సాంబయ్య, వేల్పుల సురేష్, వేల్పుల కృష్ణ, శ్రీనివాసచారి, బన్న శివ, నర్సింహస్వామి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

గుర్రం జాషువా జయంతి వేడుకలు

నెక్కొండ : ప్రజల్లో మార్పు కోసం సామాజిక రచనలు చేసిన గొప్ప ప్రజా కవి గుర్రం జాషువా అని (పీపీ) షేక్ అబ్దుల్ నబీ అన్నారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో జాషువా జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి సామాజిక రచయితలకు జాషువా మార్గదర్శి అన్నారు. జాషువా స్ఫూర్తితో యువ రచయితలు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈదునూరి వెంకటేశ్వర్లు, వద్దూరి కుమారస్వామి, కొంగర సూర్యారావు, కందిక శ్రీనివాస్, వద్దూరి సంపత్, గడ్డం రమేశ్, చెరువు యాకాంతం, మాదారపు మాణిక్యం, మైదం రాజు, ఈదునూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

రాయపర్తి : మహిళలు కుట్టు శిక్షణపై పట్టు సాధించి ఆర్థికంగా ఎదగాలని ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు పేర్కొన్నారు. గురువారం మండలంలోని పెర్కవేడు, రాయపర్తి గ్రామాల్లో ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ శిక్షణలో పాల్గొని నాల్గొవ బ్యాచ్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉషాదయాకర్‌రావు మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కృషి చేస్తున్నారని, అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహనాయక్, బీఆర్‌ఎస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి, కాంచనపల్లి వనజారాణి, సర్పంచ్, ఎంపీటీసీలు చిన్నాల తారశ్రీరాజబాబు, గోవర్ధన్‌రెడ్డి, కోదాటి దయాకర్‌రావు, బండి అనూషరాజబాబు, చిన్నాల వనజ, సీసీలు దేవేంద్ర, పావని, వీఓఏలు పాల్గొన్నారు.